క్లుప్తంగా

ప్రజల సహకారంతోనే నగరాభివృద్ధి



పటమట(విజయవాడతూర్పు):నగర ప్రజలు, కార్పొరేషన్ సిబ్బంది ఇద్దరు రెండు కళ్లలాగా సహకరిస్తూ ఉండటంతోనే విజయవాడ నగరం అభివృద్ధి చెందుతుందని మేయర్ భాగ్యలక్ష్మి తెలిపారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర నగర పాలక సంస్థ జెండా పతాకా విష్కరణ చేశారు. ఎన్‌సీసీ, ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్, విద్యార్థులు గౌరవ వందనం స్వీకరించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజ రెడ్డి, టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు, కార్పొరేటర్ తిరుపతమ్మ, కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీమ్, అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ , చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ , చీఫ్ ఇంజినీర్ ఆర్. శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు అందజేత



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగి రమేష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ శ్రేణులతో కలిసి వెలంపల్లి కేక్ కట్ చేశారు. పార్టీ మైనార్టీ నేతలు బాషి, చిచ్చా బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లను, ఇస్త్రీ బండిని చిరు వ్యాపారులకు అందజేశారు. 50వ డివిజన్ ఇన్‌చార్జి బంక విజయ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. నాయకుల, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మాజీ మంత్రి వెలంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వెలంపల్లికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆసిఫ్, కార్పొరేటర్లు బండి పుణ్యశీల, బలసాని మణెమ్మ, మండేపూడి చటర్జీ, యరడ్ల ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, గోదావరి గంగ బాబు, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతిరావు, నాయకులు బాజీబాబా తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. పాతబస్తీలోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం (పాత శివాలయం)లో నూతనంగా నిర్మించిన దుకాణాల సముదాయం శిలఫలకాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజీఎఫ్ నిధుల నుంచి మంజూరైన రూ.22 లక్షలతో దుకాణాలు నిర్మించినట్లు తెలిపారు. అనంతరం సుజనాచౌదరి స్వామివార్లను దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బొమ్ము మధు, కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం, సభ్యులు రాంపిళ్ళ వాసు, తాతపూడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

150 మందికి వైద్య పరీక్షలు



భవానీపురం(విజయవాడపశ్చిమ): మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ ఆస్పత్రి విశ్రాంత ప్రొఫెసర్, ప్రముఖ నేత్ర వైద్యుడు కోలా విజయశేఖర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భవానీపురం బ్యాంక్ సెంటర్‌లోని ఆల్‌మైటీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కోలా హాస్పిటల్స్ వైద్య బృందం 150 మందికి దృష్టి దోషం, బ్లడ్ షుగర్, ఆక్సిజన్ సామరేషన్, బ్లడ్ ప్రెజర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోలా విజయశేఖర్ మాట్లాడుతూ వైద్యం ఖరీదైన ప్రస్తుత తరుణంలో పేదల కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు చిన్నతనం నుంచి పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని పేర్కొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పశ్చిమ నియోజకవర్గంలో వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు, వ్యాపార సంఘాలు, మిత్ర బృందాలు వివిధ సంస్థలు వేడుకలను ఘనంగా నిర్వహించి స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను గుర్తు చేసుకున్నాయి. జాతీయ నేతల సేవలను స్మరించుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

నేతల ఆధ్వర్యంలో..

పంజా సెంటర్‌లోని ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆసిఫ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్, ఉపాధ్యక్షుడు షేక్ ఖాజా, కార్యదర్శి గాంధీ, నాయకులు ఆరీఫ్, కల్యాణ్, వంశీ, శైలం, మహేష్, కలిమి తదితరులు పాల్గొన్నారు. కొత్తపేట కోమలవిలాస్ సెంటర్ వద్ద వైఎస్సార్ సీపీ నేత పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. పోతిన మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న నేతల సేవలు, త్యాగాలను మహేష్ వివరించారు. వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షేక్ షాహినా, శింగంశెట్టి రామగుప్త, మొలకల హనుమాన్, పిళ్లా రవి, దుర్గాప్రసాద్, అద్దూరి తమ్మారావు, తమ్మిన రఘుబాబు, నేమాల సంజీవరావు, సాబిన్కర్ నరేష్, పాట్నూరి శ్రీనివాసరావు, బేతాళ రవికుమార్, నూనె సోమశేఖర్, తవ్వా మారుతి, పైలా పవన్, బందే చోటు శ్రీనివాసరావు, సోమీ మహేష్, బంగారు నూకరాజు, గుజ్జరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాల్లో...

పాతబస్తీలోని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ సుమలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు. కేబీఎన్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతికాంశాలు, యోగా విభాగ విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు అలరించాయి. ముఖ్య అతిథులుగా హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు హాజరయ్యారు. పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, కోశాధికారి కె.రాఘవయ్య ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై..

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ఓం టర్నింగ్ వద్ద దుర్గగుడి ఈవో శీనానాయక్ ఆధ్వర్యంలో దుర్గమ్మ, భారతమాత చిత్రపటాలకు వేద పండితులు, ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఈవో ఎస్‌పీఎఫ్ సిబ్బంది, హోంగార్డులు, దేవస్థాన సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం దేవస్థాన వేద పాఠశాల విద్యార్థులకు, భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఏసీ రంగారావు, స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు, ఏఈవోలు, వైదిక కమిటీ సభ్యులు, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పంజా సెంటర్‌లో జరిగిన వేడుకల్లో షేక్ ఆసిఫ్, నాయకులు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పోతిన మహేష్

కొత్తపేట పీఎస్‌లో...

కొత్తపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ చిన్న కొండలరావు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెక్టార్ ఎస్ఐలు, ఎఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. కేఎల్ రావు పార్కులో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. పార్కు ఆవరణలో తెలుగు తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాలప్రాజెక్టు ఆవరణలో జాతీయ జెండాను చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, సమితి అధికారుల, సిబ్బంది పాల్గొన్నారు. కొత్తపేటలోని శ్రీ రవీంద్ర ఇంగ్లిషు మీడియం స్కూల్ విద్యార్థులు 79 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. భరతమాత, రాణి రుద్రమదేవి, భగత్‌సింగ్ వంటి జాతీయ నేతల వేషధారణలో ఆకట్టుకున్నారు. స్కూల్ అధినేత దెందులూరి ప్రశాంత్‌కుమార్, ప్రిన్సిపల్ డి.శ్రీజ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయంలో వేడుకలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి యువీ సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగఫలమే స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు..

భవానీపురం(విజయవాడపశ్చిమ) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడవాడలా జాతీయ పతాకం రెపరెపలాడింది. పలు పాఠశాలల్లో జాతీయజెండాలను ఎగురవేసి జెండా వందనం చేశారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్య అకాడమి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అడ్వకేట్ ఎం.దేవదానం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సామాజికవేత్త మద్దాలి శ్రీనివాస్‌కుమార్, ఆవుల వెంకట్రావు పాల్గొని మహాత్మాగాంధీ, అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాలపై అంతస్తు నిర్మాణానికి ఎం.దేవదానం లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు ఆర్.సత్యనారాయణ, గోపాలం, నరసింహారావు, నాగేశ్వరరావు, సంగీతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిపూడి తరుణ్ బాబు పాల్గొన్నారు.

భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ సెంటర్‌లో

ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్‌లోని భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సెంటర్ ప్రిన్సిపాల్ జె.సునీత మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల చిన్నారుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు అన్ని పండుగలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వాసవి లోటస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రాజారావు పాఠశాలలో..

విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు హైస్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అహింసే ఆయుధంగా స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయులు చిరస్మరణీయులన్నారు. సెక్రటరీ శ్యామ్‌ప్రకాష్, ప్రిన్సిపాల్ కెఎల్ ప్రసన్న పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అవుట్ ఏజెన్సీ దళితవాడలో

భవానీపురం 41వ డివిజన్ పరిధిలోగల అవుట్ ఏజెన్సీ దళితవాడలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ నాయకులు జోసఫ్ శివమణి ఆధ్వర్యంలో సీఎస్ఐ పాఠశాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేత వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు నోట్ బుక్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. జమ్మలపూడి మార్క్, జార్జి, జంగం శంకర్, మేకం కిరణ్, బండి శ్యామ్, కోలంటి రాజు తదతరులు పాల్గొన్నారు.

ఆల్‌ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో..

భవానీపురం హౌసింగ్‌బోర్డ్‌కాలనీలో ఉన్న ఆల్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అసోసియేషన్ అధ్యక్షుడు నూరిశెట్టి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యక్షులు యేమినేని వెంకటేశ్వరరావు, పమిడిపాటి పట్టాభి రామారావు, గౌరవాధ్యక్షులు డాక్టర్ దేవరొండ శేషగిరిరావు, కోశాధికారి యెనిగళ్ల సుబ్బారావు, గౌరవ సలహాదారు బీ శశాంకబాబు, సభ్యులు శ్యామ్, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేసింది



జాతీయ పతాకాన్ని ఎగురువేసిన వెలంపల్లి, చిత్రంలో మాజీమంత్రి జోగి రమేష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కూటమి పాలకుల పరిపాలన రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగి రమేష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులతో కలిసి వెలంపల్లి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనువు కానీ హామీలతో అధికారం చేజికించుక్కున్న తరువాత అనేక షరతులతో వాటిని ఎగ్గొడుతుందన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలలో ప్రజల విశ్వాసాన్ని లెక్కచేయకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరించారని చెప్పారు. ఓటర్లు తమ ఓట్లను వినియోగించుకోవడానికి పోలీసుల కాళ్లు పట్టుకునే పరిస్థితికి తీసుకువచ్చారని కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబెట్టారు. ఈ రాష్ట్రంలో భారతదేశ రాజ్యాంగం అమలవుతుందా...? అని ప్రశ్నించారు.

సీసీ పుటేజ్‌లను బయటపెట్టాలి..

దమ్ము, ధైర్యం ఉంటే పులివెందులలో ఉన్న 10,600 మంది ఓటర్ల ఇంటికి వెళ్లి ఎంతమంది వేలికి సిరా ఉందో చూద్దామని కూటమి నేతలకు చాలెంజ్ విసిరారు. పులివెందులలో ఎన్నికలు జరిగితే కడప జిల్లా వ్యాప్తంగా టీడీపీ నేతలు వచ్చి ఓట్లు వేశారన్నారు. ముఖ్యంగా మహిళల ఓట్లు సైతం పురుషులు వచ్చి వేశారన్నారు. ఎన్నికల పోలింగ్ సమయంలో ఉన్న సీసీ పుటేజ్‌లను బయటపెట్టాలని కూటమి నేతలకు చాలెంజ్ చేశారు. సాక్ష్యాత్తు కలెక్టర్ ముందే దొంగ ఓట్లు వేశారని ఆరోపించారు. డీఐజీ స్థాయి అధికారి కూర్చొని బెదిరించారని, డీఎస్పీ స్థాయి అధికారి కాల్చేస్తాం అన్నారని ఇదంతా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. ఈ విషయాలను స్వాతంత్ర్య దినోత్సవం రోజున మాట్లాడుకోవడం చాలా బాధాకరమని చెప్పారు. ఇంతా దారుణంగా, దుర్మార్గంగా ఎవరు పరిపాలించలేదని, కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు వచ్చిన కూటమిని గద్దె దించడం ఖాయమన్నారు. మరల జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేంత వరకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బండి పుణ్యశీల, యరడ్ల ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, పడిగపాటి చైతన్య రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంద్రకీలాద్రిపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈవో శీనానాయక్



భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో



బెజవాడ రాజారావు హైస్కూల్‌లో



అవుట్ ఏజెన్సీ దళితవాడలో



ఆల్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో



పాలప్రాజెక్టులో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ చలసాని ఆంజనేయులు



కొత్తపేటలో చిన్నారుల వేషధారణ



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈవో సుబ్బారావు



ఇగ్నో రీజనల్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుమలత



గొల్లపూడి అంబేడ్కర్ విద్య అకాడమి హైస్కూల్‌లో..

సరుకు రవాణాలో జాతీయ స్థాయిలో పదోస్థానం : డీఆర్‌ఎం



జెండావందనం చేస్తున్న డీఆర్‌ఎం మోహిత్ సోనాకియా, రైల్వే అధికారులు, సిబ్బంది

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే మినీస్టేడియంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా డీఆర్‌ఎం మోహిత్ సోనాకియా హాజరై జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ డీఎస్‌సీ షణ్ముగవడివేల్‌తో కలసి ఆర్‌పీఎఫ్ బలగాలు, భారత్ స్కౌంట్ అండ్ గైడ్స్, జాక్ అండ్ జిల్ స్కూల్ విద్యార్థుల కవాతును పరిశీలించి వారి నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ఉద్యోగుల అంకితభావం, సమిష్టి కృషితో అత్యుత్తమ విజయాలు సాధించినట్లు తెలిపారు. సరుకు రవాణాలో జాతీయస్థాయిలో పదోస్థానంలో నిలిచినట్లు వివరించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో విజయవాడ, రాజమండ్రి, నెల్లూరుతో సహా 24 స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు.2024–25 ఆర్థిక సంవత్సరానికి స్థూల ఆదాయం రూ. 5,841 కోట్లు సాధించగా, అందులో సరుకు రవాణా ద్వారా రూ.4,239 కోట్లు ఆదాయం అర్జించినట్లు వివరించారు. అదేవిధంగా హర్‌ఘర్ తిరంగ ప్రచారంలో భాగంగా నిర్వహించిన క్విజ్, పోస్టర్ తయారీ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. జాక్ అండ్ జిల్, ఐకాన్ పబ్లిక్ స్కూల్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు చెందిన విద్యార్థులకు డీఆర్‌ఎం పతకాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు పాటుపడినప్పుడే సార్థకత



పింఛన్ అందజేస్తున్న శివ స్వామీజీ, శ్రీరుద్ర యోగీశ్వరానంద స్వామీజీ, సీఐ గురుప్రకాష్

భవానీపురం(విజయవాడపశ్చిమ): సొంత లాభం కొంత మానుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడినప్పుడే జీవితానికి సార్థకత ఏర్పడుతుందని శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతి శివ స్వామీజీ పేర్కొన్నారు. జవ్వాది అప్పారావు–సావిత్రమ్మ కుమారుడు జవ్వాది సూర్యనారాయణ (రుద్రయ్య)–హైమావతి ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ 15వ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు పింఛన్, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. విద్యాధరపురం కబేళా సెంటర్‌లోని శ్రీకామాక్షి ఏకాంబరేశ్వర కల్యాణమండపంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శివ స్వామీజీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని దానాలలో ఆధ్యాత్మిక దానం అగ్రస్థానం వహిస్తుందన్నారు. సత్కర్మలు చేసినప్పుడే జీవితానికి సంపూర్ణత కలుగుతుందని తెలిపారు. నిర్వాహకులను అభినందించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, శ్రీరుద్ర యోగీశ్వరానంద స్వామీజీ మాట్లాడుతూ పేదవారికి సాయపడాలన్నది తమ తల్లిదండ్రుల లక్ష్యమని, వారు వేసిన పునాదులతోనే 15 ఏళ్ల క్రితం ఈ ట్రస్ట్‌ను స్థాపించి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రూ.2 లక్షల వరకు వృద్ధులకు పింఛన్, విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో అందజేస్తున్నామని తెలిపారు. తాను బతుకుతూ 10 మందిని బతికించగలిగేదే విద్య అన్నారు. ట్రస్ట్ చైర్మన్ జవ్వాది అరవింద్ కుమార్ నిర్వహించిన వన్‌టౌన్ సీఐ జీ గురుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిస్వార్థ సేవలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): లయన్స్ క్లబ్‌లు సమాజంలో పేద ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ –316డి 28వ కేబినెట్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. బృందావనకాలనీలోని ఎ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పర్వతనేని సుభాష్‌బాబు, పాస్ట్ డైరెక్టర్ చిగురుపాటి వరప్రసాద్ పాల్గొన్నారు. నూతన కేబినేట్ సభ్యులతో చిగురుపాటి వరప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా వీవీపీఎస్ ఆంజనేయులు, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్‌గా ఎన్‌వీవీఎస్‌వీ ప్రసాద్, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు జిల్లా క్యాబినెట్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. లయన్స్ పాస్ట్ డిస్టిక్ట్ గవర్నర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులను పలువురు అభినందించారు.

అలరించిన దేశభక్తి గీతాలు

విజయవాడకల్చరల్: స్వరార్చన సాహిత్య సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన దేశ భక్తి గీతాలు అలరించాయి. తెలుగు సినిమా రచయితలు శ్రీశ్రీ, నారాయణరెడ్డి, సిరివెన్నెల సీతారామ శాస్త్రి, దాశరథి, గుడవల్లి రామబ్రహ్మం రచించిన గీతాలను గాయనీ గాయకులు మధురంగా ఆలపించారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు మాట్లాడుతూ తెలుగు సినిమాల్లో వచ్చిన ప్రబోధాత్మక గీతాలు యువతను ప్రభావితం చేశాయన్నారు. ఈ సందర్భంగా గాయకులను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో కె.డేవిడ్‌రాజు, బి.వీరభద్రరావు, పి.విజయలక్ష్మి, శ్యాం ప్రసాద్, మారేపల్లి జోషి పాల్గొన్నారు. డీజే రాము తదితరులు నిర్వహించారు.